Truhome FINANCE

ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
ప్రధాన కార్యాలయం: లెవెల్ - 3, ఏ'కార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2, జీ బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై - 400051
ఫోన్: 1800 102 4345 ; వెబ్‌సైట్: www.truhomefinance.in
నమోదిత కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం. 5 (పాత నం. 11), 2వ లేన్, సెనటాఫ్ రోడ్, అల్వార్‌పేట్, టెయినాంపేట్, చెన్నై - 600018

అనుబంధం - IV-A [రూల్ 8(6) నిబంధన ప్రకారం] **స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, అలాగే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనల మేరకు, అచల ఆస్తుల విక్రయం కోసం ఈ ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడుచున్నది.
సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయబడునది ఏమనగా, క్రింద వివరించబడిన అచల ఆస్తులు, ఇవి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కు గిరవంగా/భద్రతగా ఉంచబడినవి. ఆ ఆస్తులపై ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధికృత అధికారి భౌతిక స్వాధీనంపొందినది. ఆ ఆస్తులను "ఎక్కడ ఉన్నదే అక్కడే", "ఏ స్థితిలో ఉన్నదే అదే", "ఏమైతే ఉందే అదే" అనే ప్రమాణాలపై, 27-10-2026 తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ-వేలం ద్వారా విక్రయించబడును.
ఈ విక్రయం ద్వారా రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారుల నుండి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించవలసిన బాకీ మొత్తం వసూలు చేయబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారుల వివరాలు, బాకీ మొత్తం, ఆస్తి సంక్షిప్త వివరణ, రిజర్వ్ ధర, (EMD), మరియు ఆస్తి పరిశీలన తేదీలు తదితర వివరాలు క్రింది పట్టికలో ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తాకట్టుదారుల పేర్లు	వసూలు మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేదీ	రిజర్వ్ ధర (రూ.) & బిడ్ పెంపు	వేలం తేదీ & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి వివరాలు - (AO) మరియు డిస్ట్రిక్ట్ బ్యూరో)
1.శ్రీ గేదెశాల కోమల్ గౌడ్, తండ్రి పేరు: (శ్రీ సత్యనారాయణ గేదెశాల 2.శ్రీమతి ఎదులకంటి అఖిల రెడ్డి, భర్త పేరు: (శ్రీ గేదెశాల కోమల్ గౌడ్ నివాసం: ఇంటి నం. 17-1-294, కరీంబాద్, సుభాష్ స్టాచ్ సమీపంలో, కరీంబాద్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506002. లోన్ ఖాతా నంబర్: SHLHWRNG0000991 **స్వాధీనపు తేదీ & రకం** 26 ఆగస్టు, 2026 & భౌతిక స్వాధీనం **తెలిసిన భారాలు** తెలియదు	డిమాండ్ నోటీసు తేదీ - 10-04-2026 డిమాండ్ నోటీసు మొత్తం రూ. 1873647/- (పద్దెనిమిది లక్షల డెబ్భై మూడు వేల ఆరు వందల నలభై ఏడు మాత్రమే) 30/04/2026 నాటికి లోన్ ఖాతా నెం. SHLHWRNG0000991	రూ.12,00,000/-(పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపు: రూ. 10,000/- మరియు దాని గుణిజాలలో **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) (రూ.)** రూ. 1,20,000/-(ఒక లక్ష ఇరవై వేలు మాత్రమే) EMD సమర్పించడానికి చివరి తేదీ: 15 అక్టోబర్, 2026 సమయం: ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు.	16 అక్టోబర్ 2026 & వేలం సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు	(శ్రీ సతీష్ & రాజా దురా ప్రసాద్ 9849225412(M) & 9550869343 ఆస్తి పరిశీలన తేదీ-15-అక్టోబర్-2026
ఆస్తి వివరణ				
వరంగల్ నగరం & జిల్లా, సకరశికుంటలో ఉన్న, GWMC ఇంటి నెం. 16-3-16 గల, 100.00 చదరపు గజాలు (లేదా) 83.61 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న, ఖాళీ స్థలంతో కూడిన కూల్చివేసిన ఇల్లు. ఈ ఆస్తి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ పరిధిలో, వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు వరంగల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం (ఫోర్ట్) అధికార పరిధిలో ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది. తూర్పు: ఉప్పలయ్య ఇల్లు, పడమర: సుకునమ్మ ఇల్లు, ఉత్తరం: జి. సుధాకర్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: 21-0" వెడల్పు గల రహదారి.				

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తాకట్టుదారుల పేర్లు	వసూలు మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేదీ	రిజర్వ్ ధర (రూ.) & బిడ్ పెంపు	వేలం తేదీ & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి వివరాలు - (AO) మరియు డిస్ట్రిక్ట్ బ్యూరో)
1.శ్రీ సురేంద్ర కొంపల్లి, తండ్రి పేరు: శ్రీ ప్రకాశ్ రావు కొంపల్లి 2.శ్రీమతి కొంపల్లి సరోజిని, భర్త పేరు: శ్రీ సురేంద్ర కొంపల్లి అందరూ నివాసం: డోర్ నం. 9-89-2, ఎస్.వి. నగర్, రోడ్ నం. 7, కీసర మండలం, విజయ హాస్పిటల్ సమీపంలో, నాగారం, రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 500083. మరియు: ఫ్లాట్ నం. 31, 32, 33, ఫ్లాట్ నం. 502, జేకే రెసిడెన్సీ, 5వ అంతస్తు, మహదేవ్‌పూర్ గ్రామం, కొకూర్, మల్కాజ్‌గిరి మండలం, తెలంగాణ, భారతదేశం - 500010. లోన్ ఖాతా నంబర్: THLHHMGR0001041 **స్వాధీనపు తేదీ & రకం** 26 జూన్, 2026 మరియు భౌతిక స్వాధీనం **తెలిసిన భారాలు** తెలియదు	డిమాండ్ నోటీసు తేదీ 11-03-2026 డిమాండ్ నోటీసు మొత్తం రూ. 4272489/- (నలభై రెండు లక్షల డెబ్భై రెండు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) 31/03/2026 నాటికి లోన్ ఖాతా నెం. సూచన క్రింద. THLHHMGR0001041	రూ.30,00,000/-(ముప్పై లక్షల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపు: రూ. 10,000/- మరియు దాని గుణిజాలలో **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) (రూ.)** రూ.3,00,000/-(మూడు లక్షలు మాత్రమే) EMD సమర్పించడానికి చివరి తేదీ: 15 అక్టోబర్, 2026 సమయం: ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు.	16 అక్టోబర్ 2026 & వేలం సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు	(శ్రీ సతీష్ & రాజా దురా ప్రసాద్ 9849225412(M) & 9550869343 ఆస్తి పరిశీలన తేదీ-15-అక్టోబర్-2026
ఆస్తి వివరణ				
సర్వే నంబర్లు 1, 1/A, 1/AA, 1/E, 2/A, 2/AA, 2/E, 2/AA, 31, 31/A, 31/AA, 31 E (లేఅవుట్ ప్రొసీడింగ్స్ నెం. 108788/22/12//2016/HO/171, తేదీ: 19/02/2018 చూడండి), కింద ఉన్న, 287.11 చదరపు గజాల విస్తీర్ణం గల బేరింగ్ నెం. 31, 302.22 చదరపు గజాల విస్తీర్ణం గల బేరింగ్ నెం. 32 మరియు 302.22 చదరపు గజాల విస్తీర్ణం గల బేరింగ్ నెం. 33, మొత్తం 891.55 చదరపు గజాలు లేదా 745.33 చదరపు మీటర్లకు సమానమైన ఓపెన్ ప్లాట్‌లో చేసిన నిర్మాణం అంతా, మహదేవ్‌పూర్ గ్రామంలో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఆల్వాల్ సర్కిల్, అప్పటి మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ఆల్వాల్ మండలం, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా., మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు కలిగియున్నది: తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30'-0" వెడల్పు గల రహదారి, ఉత్తరం: ఫ్లాట్ నెం: 34, దక్షిణం: పొరుగువారి భూమి మెడ్చల్-II: "JK రెసిడెన్సీ" అనే పేరుగల భవనంలో, ఈ క్రింది ప్రాంగణంలో నిర్మించబడిన, ఐదవ అంతస్తులో ఉన్న, 960.00 చదరపు అడుగుల నిర్మాణ వైశాల్యం మరియు 100.00 చదరపు అడుగుల కార్ పార్కింగ్ వైశాల్యం (ఉమ్మడి ప్రాంతాలతో సహా) గల, నెం. 502 గల ఫ్లాట్‌కు పూర్తి చేయబడిన నివాస ఫ్లాట్ అంతా, దానితో పాటు 33.00 చదరపు గజాలు లేదా 27.58 చదరపు మీటర్లకు సమానమైన (891.55 చదరపు గజాలలో) అవిభక్త వాటా భూమి కూడా ఉంది. సర్వే నం. 1, 1/4, 1/AA, 1/E, 2/A, 2/AA, 2/E, 2/AA, 31, 31/A, 31/AA, 31 E (లేఅవుట్ ప్రొసీడింగ్స్ నెం. 108788/22/12//2016/HO/171, తేదీ: 19/02/2018 చూడండి), మహదేవ్‌పూర్ గ్రామం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆల్వాల్ సర్కిల్, అప్పటి మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన ఆల్వాల్ మండలం, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా) లోని ఫ్లాట్ నెం. 31, 32 మరియు 33., మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులను కలిగి ఉంది: తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30'-0" వెడల్పు గల రహదారి, ఉత్తరం: ఫ్లాట్ నెం: 34, దక్షిణం: పొరుగువారి భూమి				

1) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లింక్: https://www.truhomefinance. మరియు ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ చిరునామా: https://www.bankeauctions.com ను చూడండి.
2) వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు తమ EMD మొత్తాన్ని RTGS/NEFT ద్వారా క్రింద పేర్కొన్న ఖాతా వివరాలకు జమ చేయాలి: బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబై బ్యాంక్ ఖాతా నెం. కరెంట్ అకౌంట్ నెం. 911020045677633 IFSC కోడ్: UTIB0000230

స్థలం: వరంగల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేదీ: 29-09-2026

సంతకం/- అధీకృత అధికారి - ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

బీజేపీ ప్రయోజనాల కోసమే ఈసీ వ్యవహరిస్తోంది : ఆత్రం సుగుణక్క

ఓటర్ల జాబితా వ్యవహారంలో కుట్రను బట్టబయలు చేయాలి.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

ఆసిఫాబాద్‌లో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ..

మోదీ, అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బిష్టిబొమ్మల దహనం



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 28 (నేటి మనదేశం):: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసేందుకు కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఓటర్ల జాబితా విషయంలో పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖ అనిల్ కుమార్,మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, అక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, డేటాబేస్ నిర్వహణ, సాఫ్ట్‌వేర్ వంటి కీలక అంశాల్లో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల కమిషన్‌లోనే అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్లడం వెనుక కారణాలేమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. కానీ బీజేపీకి రాజకీయంగా లాభం చేకూరే విధంగా ఓటర్ల జాబితాలో మార్పులు జరుగుతున్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇది సాధారణ విషయం కాదు.. ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేసే అంశం బీజేపీ కుట్రలను, ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రత, పారదర్శకతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని సుగుణక్క స్పష్టం చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి,టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుర్గం భాస్కర్,వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఇరుకుల మంగ, కుడిమెత విశ్వనాథ్ రావు,సుద్దాల దేవయ్య, ఆసిఫాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా,డీఎంసి వైస్ చైర్మన్ మంథయ్య,మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్,జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ అర్షద్ హుస్సేన్,మండల అధ్యక్షులు రాపర్తి మురళి, ఇమ్రాన్, రాసిద్, కిషన్ గౌడ్, మెంగజీ,ఆత్రం శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ మండలాల అధ్యక్షులు, ఐజజ జిల్లా కార్యవర్గాల సభ్యులు,తారీక్, భీంరావు,శోభన్ డీసీసీ కార్యవర్గం సభ్యులు,సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల బాధ్యులు, మండల-పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం

రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించాలి

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



వేములవాడ, సెప్టెంబర్ 28: నేటి మన దేశమ్ ప్రతినిధి రైతుల సంక్షేమమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నూతనంగా ఏర్పడిన పీఏసీఎస్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పుల్కం రాజు మాట్లాడుతూ రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులు బాగుంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితరాలను సకాలంలో అందిస్తూ సహకార సంఘాలు అండగా నిలవాలని సూచించారు.సహకార సంఘం పరిధిలోని 22 గ్రామాల రైతులకు ఏ సమస్య వచ్చినా పాలకవర్గ సభ్యులు వారి పక్షాన నిలిచి, సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రైతులు, సహకార సంఘం సభ్యులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.సహకార సంఘం సభ్యులందరూ ఐక్యంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, తద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావచ్చని పుల్కం రాజు అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్, పీఏసీఎస్ కార్యదర్శి, అధికారులు, రైతు సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి పీహెచ్‌సీలో ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ క్యాంపు

హెచ్ఐవీ, హెపటైటిస్, సిఫిలిస్‌తో పాటు వివిధ రక్త పరీక్షలు

ప్రజలు అపోహలు వీడి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్.ఎన్.శ్రీనివాస్



జగిత్యాల/గొల్లపల్లి, సెప్టెంబర్ 28(నేటి మన దేశమ్ ప్రతినిధి):ప్రజలు అపోహలు వీడి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్.ఎన్.శ్రీనివాస్ సూచించారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు హెచ్ఐవీ, హెపటైటిస్, సిఫిలిస్ వంటి వ్యాధులను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లాలోని గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు.సోమవారం కరీంనగర్ డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి వచ్చిన మొబైల్ పరీక్షల వాహనం సహకారంతో ఈ శిబిరంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హెచ్ఐవీ, హెపటైటిస్, సిఫిలిస్ పరీక్షలతో పాటు అవసరమైన సాధారణ రక్త పరీక్షలను కూడా నిర్వహిస్తున్నారు. మొబైల్ పరీక్షల వాహనం ద్వారా ప్రజలకు వారి సమీప ప్రాంతంలోనే పరీక్షలు అందుబాటులోకి రావడంతో, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నారు. వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా సకాలంలో చికిత్స ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్.ఎన్.శ్రీనివాస్తెలిపారు.'బ్రేక్ ఫ్రీ' ప్రచారంలో భాగంగా అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి హెచ్ఐవీకి సంబంధించిన ప్రమాద అవకాశాలను స్వయంగా అంచనా వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఈ స్వయంమదింపు ప్రక్రియ హెచ్ఐవీ పరీక్షకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. హెచ్ఐవీ సంక్రమణపై అనుమానం ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.హెచ్ఐవీతో పాటు ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధుల నివారణకు ప్రజలు సురక్షిత లైంగిక పద్ధతులను పాటించాలని వైద్యాధికారులు సూచించారు. వ్యాధులపై అపోహలు, భయాలు కాకుండా శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనుమానం ఉన్న సందర్భాల్లో పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.హెచ్ఐవీ నిర్ధారణ అయినంత మాత్రాన జీవితంపై భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వ్యక్తులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ సేవలు పొందాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ క్యాంపులో కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రజలకు వ్యాధుల వ్యాప్తి, నివారణ, చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన వారికి కౌన్సెలింగ్ అందిస్తూ తదుపరి వైద్య సేవల కోసం సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ఇటువంటి శిబిరాలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయవచ్చని వైద్యాధికారులు పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు పొందాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.ఈ శిబిరంలో జిల్లా ఎలిమినేషన్ అధికారి డా. నరేంద్ర, గొల్లపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డా. శ్రీకాంత్, మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్, మొబైల్ ఐసీటీసీ టెక్నీషియన్ ఇబ్రహీం, సిబ్బంది శ్రీనివాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ పత్తి కొనుగోళ్లు పగడ్బంది చర్యలు.

రైతుల నుంచి పత్తి కొనుగోలు సజావుగా నిర్వహించాలి :

అదనపు కలెక్టర్ సంగీత .



సంగారెడ్డి, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28: (నేటి మన దేశమ్) జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌లో పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంగీత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడారు.రాష్ట్రంలో పత్తి సేకరణ ప్రారంభమైన వెంటనే అన్ని అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులు తమకు సమీపంలోని మిల్లులకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా, సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. 2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా నిర్ణయించబడిందని తెలిపారు. రైతుల నుంచి మీర్రాతో పత్తి సేకరణలో CCI కీలకంగా వ్యవహరించనుందని తెలిపారు.ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు అధికారులను కేటాయించి, నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన సాఫ్ట్‌వేర్‌తో పాటు వెబ్ కెమెరాలు, వేలిముద్ర స్కానర్లు, సక్రమమైన ఇంటర్నెట్ సౌకర్యం, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లోని వేబ్రిడ్జ్‌లను లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ధ్రువీకరించి, తూకం ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. తూనిక యంత్రాల్లో ఎలాంటి తేడాలు లేకుండా లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రైతు దిగుబడి 40 క్వింటాళ్లలోపు ఉంటే ఏఈఓ, 40 క్వింటాళ్లకు మించి ఉంటే ఏఓ ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అంతర్‌జిల్లా మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే సెప్టెంబర్ 30లోగా ఖరారు చేసి CCIకి పంపాలని ఆదేశించారు. దీనివల్ల రైతుల రవాణా భారం తగ్గడంతో పాటు స్లాట్‌ల లభ్యత కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ , జిల్లాలో సదాశివపేట, రైకోడ్, నారాయణఖేడ్, జోగిపేట, వట్‌పల్లి, జహీరాబాద్‌లలో ఆరు కాటన్ ఏఎంసీలు ఉన్నాయని, గత సీజన్‌లో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు వివరించారు. పత్తి కొనుగోళ్లకు ముందే కాపాస్ కిసాన్ యాప్‌లో రైతుల నమోదు, స్లాట్ బుకింగ్, మీర్రా, పత్తి నాణ్యతా ప్రమాణాలు, తేమ